GITAM
(DEEMED TO BE UNIVERSITY)
(Estd. u/s 3 of the UGC Act, 1956)
VISAKHAPATNAM HYDERABAD BENGALURU

# గీతం విశ్వవిద్యాలయం
## విశాఖపట్నం

# ఎక్సెంచూర్ కు 253 మంది గీతం విద్యార్థుల ఎంపిక

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రాంగణ నియామకాలలో మరోమారు సత్తాను చాటారు. గత కొద్ది నెలలుగా జరుగుతున్న వివిధ కంపెనీల ప్రాంగణ నియామకాలలో గీతం విశాఖ ప్రాంగణం నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తూ విజయ పథంలో దూసుకుపోతున్నారు. ప్రముఖ ఐటి సంస్థ ఎక్సెంచూర్ కొద్ది రోజులగా నిర్వహిస్తున్న ప్రాంగణ నియామకాలలో 253 మంది ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం విద్యార్థులు ఎంపికయ్యారు. దాదాపు 120 దేశాలలో కార్యకలాపాలు విస్తరించిన ఎక్సెంచూర్ ఏటా క్రమం తప్పకుండా గీతంలో ప్రాంగణ నియామకాలను నిర్వహిస్తోంది. తాజాగా నిర్వహించిన ప్రాంగణ నియామకాలకు ఎక్సెంచూర్ సంస్థ మేనేజింగ్ డైరక్టర్ అరుణ్ కుమార్ రంగనాయిని స్వయంగా హజరై నియామకాలను పర్యవేక్షించారు. ఈ ఏడాది ఎంపికైన విద్యార్థులలో ఐటి, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ బ్రాంచిలతో పాటు ఇఇఇ, ఇసిఈ తదితర బ్రాంచిలకు చెందిన విద్యార్థులు కూడా ఉండటం విశేషం. ఎంపికయిన విద్యార్థులకు ఎక్సెంచూర్ సంస్థ రూ 3.5 లక్షల వార్షిక వేతనాన్ని అదించనుంది. అలాగే విద్యార్థులకు ఇంజనీరింగ్ ఆఖరి సంవత్సరం రెండో సెమిస్టర్‌లో పైయిడ్ ఇంటర్న్‌షిప్ లభిస్తుందని సంస్థ మేనేజింగ్ డైరక్టర్ ప్రకటించారు.

కాగా మైక్రోసాఫ్ట్, డెలాయిట్, ఎన్‌సిఆర్, టిసిఎస్, ఎక్సెంచూర్, స్టేట్ స్ట్రీట్, ఇన్ఫోమేటికా, వేల్యూల్యాబ్స్, ఇన్‌వెనియో, మ్యూసిగ్మా, ఇన్‌వెస్కో తదితర సంస్థలు ఇప్పటి వరకు నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో దాదాపు 900 మంది విశ్వవిద్యాలయ విద్యార్థులు ఎంపికయ్యారని గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.పోతరాజు తెలిపారు. రానున్న రెండు నెలలో మరికొన్ని కంపెనీలు గీతంలో ప్రాంగణ నియామకాలకు రానున్నాయని ఆయన తెలిపారు.

ప్రముఖ సంస్థలకు విద్యార్థులు ఎంపిక కావడం పట్ల గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ ,మేనేజ్‌మెంటు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షిలా అభినందించారు.

**తేది: 17-10-2018,**
**విశాఖపట్నం.**

**ఎన్.వి.నరసింహం**
**పత్రికా సంబంధాల అధికారి**